# వాడూ.. మనం!

వాడికీ మనకూ పోలికా?
దర్జాగా అడుక్కుంటూ పోవడమే
వాడికి తెలుసు
ఎంతమంది లేదన్నా
ఆశాభావ దృక్పథంతో ముందడుగేస్తాడు
పెట్టినా... తిట్టినా ఒకే భావనతో
ముందుకెళుతుంటాడు
పౌరుషానికి పోతే పొట్ట నిండదని
వాడికి తెలుసు
మనలాగ లేనిపోని భేషజాలకి పోడు
అనుక్షణం టెన్షన్‌తో సతమతమవుతూ
రోగాలు తెచ్చుకోడు
ఎవరిముందూ చేతులు కట్టుకోడు
స్వశక్తితో తన కాళ్ళమీద తాను నిలబడి
చూపిస్తాడు
వాడంతా స్వేచ్ఛాజీవి మరొకరుండరు
ఎక్కడైనా బ్రతగ్గలడు
ఏమైనా చెయ్యగలడు
అన్నీ వున్నా లేనివాళ్ళం మనం
ఏవీ లేని వున్నవాడు వాడు
వాడిని తేలికచెయ్యకుండా
వాడి జీవితంలోకి తొంగిచూడండి
వాడి విశ్వరూపానికి నోరెళ్ళబెట్టడం
మనపనమవుతుంది!


ప్రతాప వెంకట సుబ్బారాయుడు
సికింద్రాబాద్, సెల్: 9849036088


# మినీ హైకూలు

బొగ్గు దస్త్రాలు
బుగ్గిపాలయనేమో
బహు పరాక్!

సహజ గుణం
చేకూర్చేరు ఆ'గణం'
ఇక దణ్ణమే!


శ్రీమాన్ శ్రీకాశ్యప
సింహాచలం, సెల్: 9985520479


# ప్రజాస్వామ్యంలో 'ఓటు'

ఓనాడు దేశభక్తి పూర్ణం - ఈనాడు దేశభక్తి శూన్యం
ప్రజలచేత ప్రజల కొరకు - ప్రజలు ఎన్నుకున్న
నాయకులు నడిపే ప్రభుత్వం ప్రజాస్వామ్యం
నాయకులు ప్రజలను రక్షణతో పాలిస్తున్నారు
నేటి ప్రజాస్వామ్యంలో ప్రతి నాయకునికి రక్షకభటులే
ఉన్న రక్షకులంతా వారికే వెళితే జనం మంచిచెడ్డ చూసేదెవరు
తనకు లేని రక్ష జనానికేంరక్ష, దేశానికేంరక్ష
జనంతో మమేకమై పల్లెపల్లె తిరిగేవారెందరో?
వారి ఆలనా పాలనా! ఆరోగ్యం గమనించేదెందరో?
నాయకులు ప్రజలతో కలిసి వారి యోగక్షేమాలు కాపాడితే
బ్రహ్మరథం పడతారు జనం! వారికి
ప్రచారంతో మద్యం, డబ్బులతో సమ్మోహం చేసి
ఆ ప్రజలు వేసిన ఓటుతో గెలిచి తన
ఉనికి మరచి దానవులౌతారు కొందరు
మంచి చెడు గుర్తించి ప్రలోభాలను పక్కనపెడ్తే
మంచితనానికి వేసిన ఓటుకు విలువుంటుంది
అదే ప్రజల సంక్షేమానికి బాటైతది - పూలతోటైతది
వర్తమానంలో ప్రజాస్వామ్యానికి చెడ్డవానికి ఓటేస్తే
ఓటిచ్చిన ప్రతివాడు పరికికంపలో చిక్కిన చందం
ప్రజాస్వామ్య పరిరక్షణకు యువత నడుం బిగించి
జనాన్ని చైతన్యపరిచి - జాగృతం చెయ్యాలి
ప్రజల సంరక్షణ - సంక్షేమం - హక్కుల పరిరక్షణ
జనజీవనాభివృద్ధికి తోడ్పడి రాజ్యాంగానికి లోబడి
రాగద్వేషాలు విడిచి- మరచి - పరస్పర
సహకారాలు అందించి పల్లె పల్లె తిరిగే నాయకుడవసరం
ఎన్నుకున్న నాయకులు ప్రతివారు
గెలిపించిన ప్రజల మధ్య నివసించాలి
స్లం ఏరియా అయితే మరీ మంచిది
తిండి, తిప్పలు, కుటుంబంతో ఐదేండ్లు గడపాలి
ప్రజాస్వామ్యంలో ఓటుతో గెలిచిన నాయకునికి
జనమే హంగు, ఆర్భాటం, ఎస్కార్టు కావాలి
దేశ ప్రజల సుఖ జీవనానికి ప్రతి పౌరుడు
నీతి, నిజాయితీ, కార్యదీక్ష, క్రమశిక్షణ గల
నాయకునికి ఆలోచించి పట్టంగట్టాలి
నాడే ఈ దేశ ప్రగతి రథం
అడ్డంకులు లేకుండా ఆనందంగా ఊరేగుతుంది
ఇట్టి ఆనందానికి ప్రజాస్వామ్యంలో
ప్రజలదే బాధ్యత అని నా ఉ వాచ


బోనగిరి రాజారెడ్డి, ఆదిలాబాద్, సెల్: 9701381944